సాక్షి
హైదరాబాద్, ఆదివారం, 15, సెప్టెంబర్, 2024

పంచశీల పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం

మూసాపేట: మూసాపేటలోని పంచశీల స్కూల్‌లో శనివారం జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రముఖ హిందీ కవి ప్రేమ్‌చందర్ జయంతిని ప్రతి సంవత్సరం హిందీ భాషా దినోత్సవంగా జరుపుకుంటారు. పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ హిందీ భాష ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



27న దళిత జర్నలిస్టుల చైతన్య సదస్సు



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, జర్నలిస్టులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఈ నెల 27వ తేదీన జర్నలిస్టుల చైతన్య సదస్సు నిర్వహించనున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నాయకులు ఉదయకుమార్ యాదవ్, గడ్డం నర్సింగరావు, మేకల హరినాథ్, యాదగిరి, డీజేఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్పేస్ ఆన్ వీల్స్



కేపీహెచ్‌బీకాలనీ: చిన్నతనంలోనే పిల్లలకు అంతరిక్షం పట్ల ఆసక్తి, అవగాహన కల్పించేందుకు ఇస్రో ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న స్పేస్ ఆన్ వీల్స్ చిన్నారులను ఆకట్టుకుంది. శనివారం ఎన్ఆర్ఎస్ఏ కాలనీలోని కమ్యూనిటీ వినాయక మండపం వద్ద స్పేస్ ఆన్ వీల్స్ బస్సును ఏర్పాటు చేసి చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు అంతరిక్షంపై అవగాహన కల్పించారు. అంతరిక్షంలోకి దూసుకువెళ్లే రాకెట్లు మొదలుకొని శాటిలైట్ సమాచార వ్యవస్థ, సౌర కుటుంబం, రోబో టెక్నాలజీ వంటి అంశాలపై నమూనాలను చూపుతూ వాటి ప్రాధాన్యతను అక్కడి గైడ్‌లు వివరించారు.

జోనల్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్

కూకట్‌పల్లి: 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కూకట్‌పల్లి, బాలానగర్ జోనల్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ స్థానిక ఎస్ఎస్‌కే పాఠశాల గ్రౌండ్‌లో శనివారం జరిగాయి. కార్యక్రమంలో స్థానిక పాఠశాల చైర్మన్ ఉనియన్, హెడ్ మిసెస్ సుజాత పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో కూకట్‌పల్లి, బాలానగర్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కూకట్‌పల్లి జోన్ తరఫున జిల్లా స్థాయిలో పాల్గొంటారని క్రీడా కార్యదర్శి బి. యాదయ్య తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక కోసం పోటీలు



సెలక్షన్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

కేపీహెచ్‌బీకాలనీ: రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక కోసం సెలక్షన్ పోటీలు కేపీహెచ్‌బీ కాలనీలోని రమ్యాగ్రౌండ్‌లో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ శ్రీనివాసరావు, అధ్యక్షులు పి. రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని రోతక్ సిటీలో 43వ జాతీయస్థాయి సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగనున్నాయని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనడానికి రాష్ట్రం నుంచి బాల, బాలికల సబ్ జూనియర్స్ జట్టును ఎంపిక చేసేందుకు రాష్ట్రంలోని 10 జిల్లాల క్రీడాకారులతో రమ్యాగ్రౌండ్స్‌లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 10 మంది క్రీడాకారులను సబ్ జూనియర్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కాలనీ భగత్‌సింగ్ స్పోర్ట్స్ క్లబ్ అడ్వైజర్ జాలారి శివనారాయణ రావు, వెంకట్రావు, రామకృష్ణ పాల్గొన్నారు.

గణపయ్య.. పూజలందుకోవయ్యా..

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో పలు మండపాల్లో గణనాథుడి వద్ద భక్తుల పూజలు కొనసాగుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం, సాయంత్రం పలు మండపాల్లో అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. ఆయా మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. ప్రజాప్రతినిధులు వివిధ వినాయకుల వద్ద నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు.

– కూకట్‌పల్లి(జోన్‌బృందం)



అన్నప్రసాదం పంపిణీలో కార్పొరేటర్ సత్యనారాయణ తదితరులు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



పూజలో కార్పొరేటర్ రోజాదేవి రంగారావు తదితరులు



బబ్బుగూడ సంక్షేమ సంఘం పూజలో శ్రావణ్ కుమార్, శ్రీనివాసరావు



ఆంజనేయనగర్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు



మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎంపీ రాజేందర్, కార్పొరేటర్



సేవాలాల్ నగర్ గణనాథుడి పూజలో ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ ముత్తు



ఆల్విన్‌కాలనీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద అన్నదానం



వినాయకుడికి పూజలో రవికుమార్ యాదవ్ తదితరులు



వినాయక్‌నగర్‌లో కార్పొరేటర్ రవీందర్ రెడ్డి తదితరులు



వీ టీం వినాయకుడి పూజలో పట్నం సునీత, దేవరింటి మస్తాన్‌రెడ్డి



వివేకానంద నగర్ సేవా సమితి వినాయకుడి పూజలో శ్రీనివాస్ యాదవ్, వరప్రసాద్ తదితరులు



శ్రీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన



కూకట్‌పల్లి సంజీవని హనుమాన్ దేవాలయం వినాయకుడి వద్ద..



జనని అపార్టుమెంట్‌లో సన్మానిస్తున్న రమేష్‌రావు, లత దంపతులు



పర్వత్‌నగర్ చౌరస్తా వద్ద అల్లాపూర్ సీఐ వెంకట్‌రెడ్డి, కమిటీ సభ్యులు



వివేక్‌నగర్‌లో వినాయకుడిని దర్శించుకున్న కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావు



కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద నిమజ్జన సందడి



సీనియర్ నాయకుడు కూన వెంకటేష్ గౌడ్ మృతికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయనతోపాటు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, ముద్దం నరసింహ యాదవ్‌లు కూన వెంకటేష్‌గౌడ్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. – కూకట్‌పల్లి